ప్రజాశక్తి

సోమవారం 1 మే 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

భారీ వర్షం... రైతులకు అపార నష్టం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

అకాల వర్షానికి రైతులకు అపార నష్టం వాటిల్లింది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ రూరల్ మండలంలోని ధాన్యం, జొన్న, మొక్కజొన్న రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. శనివారం కురిసిన భారీ వర్షానికి ఆయా పంట ఉత్పత్తులు తడవగా, ఆదివారం వాటిని ఆరుబెట్టిన తరుణంలో రెండోసారి కురిసిన భారీ వర్షంతో వరి, జొన్న, మొక్కజొన్న ఉత్పత్తులు పూర్తిగా తడిపోవడంతో రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. విజయవాడ రూరల్ మండలంలోని నున్న, పాతపాడు, కుందావారి కండ్రిక, కొత్తూరు తాడేపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు రబీలో రెండో పంటగా సాగు చేసిన వరి, జొన్న, మొక్కజొన్న పంటలను కోసి ఆరులైన్ల బైపాస్ రోడ్డుపైనా, ఇతర రోడ్లపై ఆరబెట్టారు. ఈ తరుణంలో శనివారం విపరీతమైన గాల్పులతో కురిసిన వర్షానికి పంట ఉత్పత్తులు పూర్తిగా తడిపోయాయి. ఆర్‌బికె కేంద్రాల్లో అమ్మిన ధాన్యాన్ని, గన్నీ బ్యాగ్‌లలో నింపి రవాణా చేసేందుకు సిద్ధం (మిగతా 6లో)



విజయవాడ రూరల్‌లో తడిసిన ధాన్యం

కార్మికలోకం ఒక్కటై పోరాడాలి

మేడే సాంస్కృతిక ఉత్సవాల్లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు



...వార్త 4లో

డార్విన్ పాఠాన్ని పునరుద్ధరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నందిగామ : డార్విన్ సిద్ధాంతాన్ని తోలగించడం అంటే విద్యలో మూఢత్వం పెంచడమేనని ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయకులు విమర్శించారు. ఆదివారం నందిగామ సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపినాయక్ మాట్లాడుతూ సి.బి.ఎస్.ఈ పదవ తరగతి పాఠాలు నుండి డార్విన్ సిద్ధాంతం తొలగించడం అంటే విద్యలో మూఢనమ్మకాలు పెంచడం అని ఎస్ఎఫ్ఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యా రంగంపై ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో బిజెపి దాడి చేస్తుందన్నారు. మొన్న 12వ తరగతి పాఠాలు తొలగించిన ఎన్.సి.ఇ.ఆర్.టి.ఈ దేశంలో సైన్స్ విద్యకు,దేశ భవిష్యత్తుకు గోడలిపెట్టు అన్నారు. దేశంలో విద్యను మూఢత్వంలోకి నెట్టి విద్యలో కషాయికరణ పెంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. జాతీయోద్యమ వీరులు, హిందు, ముస్లిం ఐక్యతను, గాంధీ హత్య లాంటి సబ్జెక్టులు తొలగించడం, డార్విన్ సిద్ధాంతం తొలగించడం లాంటి చర్యలు వల్లన ఈ దేశ విద్యార్థులు సైన్స్ పాఠ్యాంశాలును మళ్ళీ పాత పద్దతిలో మూఢ విశ్వాసాలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, మళ్ళీ తప్పకుండా డార్విన్ పాఠాన్ని పునరుద్ధరణ చేయాలని కోరారు. చరిత్ర లేకపోతే



మాట్లాడుతున్న గోపి నాయక్

ఈ దేశానికి భవిష్యత్ లేదు" తొలగిస్తున్న పాఠాలు ను మళ్ళీ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఆర్ఎస్ఎస్ ఈ దేశం చరిత్రను,పాఠ్యాంశాలు మార్చి తన భావజాలాన్ని తీసుకుని రావడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హషేన్, ప్రసాదు, చందు, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : అభ్యుదయ సాహిత్య రంగంలో శ్రీశ్రీ ఒక ధృవతారని అభ్యుదయ రచయితల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్ అన్నారు. శ్రీశ్రీ 113వ జయంతిని స్థానిక గ్రంథాలయంలో ఆదివారం రచయితలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రేపాక శ్రీశ్రీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయ న మాట్లాడుతూ ఇతర కవుల ప్రభావా నికి లోనయ్యే దశనుండి ఇతర కవుల ను ప్రభావితం చేసే దశ ఏర్పరచిన కవి శ్రీశ్రీ అన్నారు. పద్యం, గేయం, పాట, వచనం ద్వారా తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు. మే డే సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో శ్రామికుల, కర్షకుల స్థితిగతుల గురించి కవులు తమ కవితల ద్వారా వ్యక్తం చేశారు. ఈకా ర్యక్రమంలో రచయితలు భరతకు మారి, జానీ బాషా, వజ్రాల ఇందిర, ఉయ్యూరు అనసూయ, మందడపు రాం ప్రదీప్, వేల్పుల భాస్కర్ పాల్గొన్నారు.

కంచికచర్లలో అకాల వర్షం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్లలో ఆదివారం ఈదురు గాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. పగటి పూట ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ మధ్యాహ్నం నుండి మబ్బులు పట్టాయి. మూడు గంటలు దాటిన తర్వాత ఒక్కసారిగా ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, మైలవరం, నందిగామ, విజయవాడ రూరల్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గ్రామాల్లో పల్లంగా ఉన్న రోడ్డు జలమయమయ్యాయి. ఈదుర గాలులు, భారీ వర్షానికి మెట్ట ప్రాంతంలో ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి పంట తడవకుండా రైతులు హడావుడిగా పట్టాలు కప్పారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : చదువుతో పాటు మానవ సంబంధాలు కూడా ముఖ్యమని కొండపల్లిలోని మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హస్పిటల్ అధినేత డాక్టర్ మామిడి శీతారామారావు తెలిపారు. స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగింపు సభ కళాశాల ఆవరణలో ఆదివారం జరిగింది. ఈ ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మామిడి శీతారామారావు మాట్లాడుతూ ఉద్యోగ వ్యాపారం వంటి ఉన్నత స్థానంలో స్థిరపడిన కొందరు యువత వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను విస్మరించడం బాధాకరమన్నారు. జీవితంలో సంపూర్ణ విజయం సాధించాలంటే చదువుతోపాటు మానవ విలువలు నాయకత్వ లక్షణాలు వ్యక్తిత్వ వికాసం ముఖ్యమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మహాభాష, హైకోర్టు న్యాయవాది సుధీర్‌కుమార్ ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాం అధికారులు నాగుల్‌మీరా మస్తాన్‌వలీ జాఫర్ సాదిక్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వారోత్సవాలు ముగింపు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలు రెడ్డిగూడెం ప్రధాన సెంటర్లో ఘనంగా ముగిశాయి. మైలవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిగూడెం వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత అధికార ప్రతినిధి బుర్రి ప్రతాప్, జి కొండూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకుడు మందా నోవా తదితరులు మాట్లాడారు. అంతకు ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , జగజ్జీవన్ రామ్ , జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకుడు చాట్ల ఆదియ్య , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు చౌటపల్లి ప్రశాంతి, బిసి నాయకులు చలపతిరావు, ఏడో వార్డు సభ్యులు చాట్ల ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు మండలంలో రక్షిత కృష్ణా నీటిని అందించాలి

ప్రజాశక్తి -ఏ.కొండూరు : ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి సమస్యలపై వివిధ గ్రామాలలో ఆదివారం ప్రజా ఆరోగ్యవేదిక పర్యటించింది. ప్రజల నుండి వివరాలు సేకరిం చారు. మండలంలో కిడ్నీ జబ్బుల నేపథ్యం, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను, కిడ్నీ వ్యాధి నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజా ఆరోగ్య వేదిక కార్యకర్తలు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రజా ఆరోగ్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి. విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ రోజు రోజుకూ పెరిగి పోతున్న కిడ్నీ జబ్బులను నివారించేందుకు ఎ.కొండూరు మండలంలో రక్షిత కష్ణా నీటిని అన్ని గ్రామాలకు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. నొప్పి నివారణా మందుల అమ్మకాలను, వాడకను నిషేధించాలని కోరారు.ఎ.కొండూరులో వెంటనే డయాలిసిస్ సెంటర్ ప్రారం భించాలని, వారానికి ఒక రోజు ఎ. కొండూరులో రోగులను పరీక్షించేలా నెఫ్రాలజిస్ట్ ను నియమిం చాలన్నారు.



మండలంలో చీమలపాడు పెద్ద తండా, దళిత పేట, కృష్ణారావుపాలెం, దీప్లానగర్ తండా, మాన్ సింగ్ తండా, ఎ. కొండూరు, చైతన్య నగర్ తండా తదితర గ్రామాలలో ప్రజావేదిక సభ్యు లు పర్యటించారు. ఈకార్యక్ర మంలో ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు లీలా, భార్గవ్, రాము, శ్రీధర్, శివశర్మ, దుర్గా భవాని, సమీర, సతీష్, రవితో పాటు స్థానిక ప్రజా సంఘాల నేతలు జెట్టి వెంకటేశ్వరరావు, ఆనందరావు, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ ప్రాంతాల్లో కృష్ణా జలాలను అందించాలి

ప్రజాశక్తి - ఏ.కొండూరు : ఎ. కొండూరు మండలంలోని కిడ్నీ ప్రభావిత ప్రాంతాలైన గ్రామాలకు, తండాలకు కృష్ణా జలాలను వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు శాశ్వత పరిష్కారం చూపుతుందని గిరిజన సంఘం నాయకులు గోపిరాజు ప్రశ్నించారు. ఆదివారం ఎ.కొండూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈప్రాంతంలో కిడ్నీ వ్యాధులతో చిన్న పెద్ద ముసలి ముక్క అనే తేడా లేకుండా కిడ్నీ జబ్బులతో మంచాలపడి ముక్కి ములిగి మరణిం చారని, ఇప్పటికీ కూడా కిడ్నీ సమస్య పై ఒక పట్టాన తేల్చే విధంగా ప్రభుత్వం లేదన్నారు. ఇప్పటివరకు కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కార దిశగా ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని కష్ణా జలా ల సరఫరా విషయంలో ప్రభుత్వం పూర్తిగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తుందన్నారు. కిడ్నీ ప్రభావిత ప్రాంతా ల్లో డయాలసిస్ రోగులకు ఐరన్ ఇంజ క్షన్ల లోపం ఉందని డయాలసిస్ చేయించుకునే వ్యాధిగ్రస్తులకు ఐరన్ ఇంజక్షన్ కూడా ప్రభుత్వం ఉచితంగా అందించలేకపోతుందని మండిపడ్డారు. గతంలో ఈప్రాంతంలో నిమ్స్ బందం పర్యటించినప్పుడు ఈప్రాంతంలోని మట్టిని పశువుల పేడను నీటిని టెస్టులకు తీసుకువెళ్లారని ఆరోజునే ఈప్రాంత మంచినీటిలో అత్యధిక మోతాదులో సిలికా అనే పదార్థం ఉందని, ఈమంచినీటిని తాగడం వల్లే కిడ్నీ వ్యాధులు, అంటువ్యాధుల ప్రబలుతున్నాయని అసలు ఈనీటిని తాగకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారానికి కృష్ణా జలాలను పైప్‌లైన్ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు.



సమాజానికి సన్మార్గం చూపిన 'పోతులూరి'

ప్రజాశక్తి-భవానీపురం : గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 330 వ ఆరాధన సందర్భంగా గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు చైర్మన్ తోలేటి శ్రీకాంత్ స్వామి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సన్మార్గం చూపిన మహనీయులు పోతులూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ యువజన నాయకులు జవ్వాది సుదీర్, నగర నాయకులు పుసులురి ప్రసాద్, దనాలకోట శ్రీనివాస్, మూర్తి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు కోచింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో మార్కెండయా బజార్ లో చిత్తలూరి సాయికృష్ణ ఉచితంగా ఇంటి వద్ద పేద విద్యార్థులకు ఇంగ్లీషు నేర్పించడం కోసం అక్షర ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 44 రోజుల స్పోకన్ ఇంగ్లీషు ఉచిత కోచింగ్‌ను ఆదివారం లిటిలెంజల్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.యస్.ఆర్.యస్ .శ్రీనివాస్ ప్రారంభించారు. బోర్డు రిబ్బన్ కట్టింగ్ ని లిటిలెంజల్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుతో కలసి అల్లి కిశోర్ లు ప్రారంభించారు. అనంతరం స్పోకన్ ఇంగ్లీషు నేర్చుకోవడానికి పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పెద్దల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్షర ప్రగతి ఫౌండేషన్ నిర్వహణ సభ్యులు రచ్చా శ్రీనివాసరావు, పి శ్రీనివాసరావు, గంజి కొండాలు, గోసిక శ్రీనివాసరావు, జాజం శంకర్ మాట్లాడుతూ సమాజంలో చేతి వత్తులు చేసుకుంటున్న తాము మా వంతు సహకారంతో కొంతమంది పేద పిల్లలకు ఇంగ్లీషు చదవడం, వ్రాయడం కోసం స్పోకన్ ఇంగ్లీషు నేర్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ అశోక్, శశిథర్, పెనుమల్లి చంద్రమౌళి, గాలి శ్రీనివాసరావు (యాపిల్ ల్యాబ్), సంగెపు వెంకన్న, చెరుపల్లి నాగరాజు, బేతు రంగా, పి కుమార్, మెటికల శ్రీనివాసరావు, పుట్టా జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్

ప్రజాశక్తి-తిరువూరు : జనవిజ్ఞానవేదిక(జెవివి) ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మే 5 నుండి వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్, ఇంద్రజాల ప్రదర్శన తదితర అంశాల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్.గంగాధర్ తెలిపారు. శనివారం రాత్రి విజ్ఞాన కేం ద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 10.30 వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. ఐదు నుండి 10వ తరగతి విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనవచ్చన్నారు. ఈకార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి ఎం. రాంప్రదీప్, మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్, నాయకులు ఎం.నాగేంద్ర ప్రసాద్, బి.వెంకటేశ్వరరావు తదిత రులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవనానికి శంకుస్థాపన



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజీపడే ప్రసక్తే లేకుండా ముందుకు పోతామని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఆదివారం ఆర్టీసీ కాలనీ నందు ఎంపీ లార్డ్స్ 70 లక్షల నిధులతో నిర్మించనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణ పనులకు ఆదివారం సామినేని ఉదయభాను, ఆయన తనయులు నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అబివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ అభివద్ధికి తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. పట్టణ అభివద్ధిలో భాగంగా ఇప్పటికే చిల్లకల్లు రోడ్డు నందు టిటిడి కళ్యాణ మండపానికి సుమారు 3కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నట్లు, అదేవిధంగా కోదాడ రోడ్డు నందు 74 సెంట్లు జిల్లా పరిషత్ స్థలంలో షాది ఖానా ఏర్పాటు, నేడు 70 లక్షల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, కౌన్సిలర్స్ పూసల పుల్లారావు సీతారావమ్మ, వట్టెం మనోహర్, కో ఆప్షన్ ఖాదర్ బాబు, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ పాల్గొన్నారు.

కొడాలి నాని రాజకీయ మేధావి : ఎంఎల్ఎ

● గుడివాడలో ఆర్‌టిసి డిపో గ్యారేజ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : రాజకీయాల్లో కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పాదరసం లాంటివాడని, ఎన్ని అడ్డంకులు వచ్చిన అయిదో సారి కూడా నాని గెలుపు తథ్యమని మాజీ మంత్రి, బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకటరామయ్య(నాని) అన్నారు. ఆదివారం రూ.8.98 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన గుడివాడ ఆర్టీసీ డిపో గ్యారేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు కొడాలి నాని, కైలే అనిల్, సింహాద్రి రమేష్‌లతో కలిసి మాజీ మంత్రి పేర్ని నాని గ్యారేజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పేర్ని నాని మాట్లాడుతూ కొడాలినాని కషి ఫలితంగానే గుడివాడ ఆర్టీసీ డిపో నిర్మితమైందన్నారు. మే నెల 19వ తేదీ సీఎం పర్యటన నేపథ్యంలో 10 కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ప్రారంభిస్తారన్నారు. మెడలో రుద్రాక్షలు, గడ్డంతో రౌడీలా కనిపించే కొడాలి నాని మనసు వెన్నపూస లాంటిదని, ఆయన రాజకీయ మేధావి అన్నారు. ఎంఎల్ఎ కొడాలి నాని మాట్లాడుతూ 14 ఏళ్ళు టిడిపి అధికారంలో ఉండగా వాటర్ వర్క్స్ ప్రాజెక్టులు, రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలను ఎందుకు నిర్మించలేదని, బస్టాండ్ లాంటి సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్సార్, జగన్మోహన్‌రెడ్డి తప్ప గుడివాడ నియోజక వర్గంలో పేదల ఇళ్ల స్థలాలకు చంద్రబాబు 14ఏళ్ల పాలనలో ఒక్క ఎకరా సేకరించినట్లు నిరూపిస్తే ఎన్నికల్లో పోటీ చేయనని కొడాలి సవాల్ చేశారు. చంద్రబాబు హయాంలో తు.తూ మంత్రంగా టిడ్కో నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజియన్ చైర్మన్ తాతినేని పద్మావతి, ఈడి శ్రీనివాసులు, మేనేజర్ రాజేష్, వైయస్సార్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు దారం ఏడుకొండలు, రవాణా శాఖ అధికారులు, వైఎస్ఆర్సిపి నేతలు, ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఆర్‌టిసి డిపోను ప్రారంభిస్తున్న మాజీ మంత్రులు పేర్ని, కొడాలి నానిలు

వైసిపి అరాచకాలపై అవిశ్రాంత పోరాటం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జగన్మోహన్‌రెడ్డి లాంటి వ్యక్తి ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాద భరితంగా మారారని టిడిపి కష్ణా జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. జగనాసుర రక్త చరిత్ర కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం స్థానిక పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నారాయణరావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందే ఆర్థిక నేర చరిత్ర కలిగిన వ్యక్తి అని గుర్తు చేశారు. మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచకాలపై టిడిపి అవిశ్రాంత పోరాటం చేస్తుంద న్నారు. జిల్లా స్థాయిలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గ స్థాయిలో నెల రోజులు పాటు నిర్వహించి ప్రజల్లోకి విస్తతంగా తీసుకువెళ్లాలే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జ్ మండల బుద్ధ ప్రసాద్, పెడన, పామర్రు, పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జి లు కె.కష్ణ ప్రసాద్,వర్ల కుమార్ రాజా, బోడె ప్రసాద్ , రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు, ఎస్‌సి సెల్ నాయకులు ఎం.ఆదినారాయణ మాట్లాడిన ఈ కార్యక్రమంలో జగనాసుర రక్త చరిత్ర పోస్టర్లను చించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో 'ఇదేం కర్మ'

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక 2వ వార్డులోని టిచ్చర్స్ కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఏమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వార్డులో తిరిగి పలువురు కలసి సమస్యలను తెలుసుకున్నారు. అనతరం అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏదైనా అభివద్ధి జరిగిందంటే గతంలో 2014, 2019 మధ్యకాలంలోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, నియోజవర్గ తెలుగుయువత అధ్యక్షుడు గోవాడ శివ, పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు పొట్లూరి కష్ణారావు, లోయ వాసు పాల్గొన్నారు..

అధ్వానంగా ఆర్‌అండ్‌బి రహదారి



ప్రజాశక్తి-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి చెరువు వద్ద నుండి జువ్వనపూడి, అప్పికట్ల, మీదగా ముదునూరు, ఉయ్యూరు వెళ్ళు ఆర్‌అండ్‌బి రహదారి పెద్ద, పెద్ద గుంతలు పడి ఆ గుంతలలో నీరు నిలవడం వల్ల అలాగే రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంప చెట్లు విపరీతంగా పెరగటం వలన, ఆ రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఇబ్బందులు ఇంత అంత కాదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడికి రావాలన్నా ఆయా గ్రామాలకు, ఆ రోడ్డు ఒకటే మార్గమని వివరించారు. ఆదివారం కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలిచి కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లడానికి అవకాశం లేకుండా ఉన్నదని అన్నారు. ఉయ్యూరు నుండి గుడివాడ వరకు ఆయా గ్రామాల మీదగా 224 ఆర్టీసీ బస్సు అదే రూట్‌లో ప్రభుత్వం నడపడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వెంబడి ఉన్న ముళ్ళ చెట్టులను తొలగించాలని, రోడ్డుపై ఉన్న పెద్ద,పెద్ద గుంతలకు మరమ్మత్తులు చేసి నిరంతరంగా నడవడానికి కనీసం మరమ్మత్తులు చేయాలని నాయకులను, ప్రభుత్వ అధికారులను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిస్వార్థ ప్రజా సేవకుడు లక్ష్మణబాబు

ప్రజాశక్తి-గూడూరు : వార్త లక్ష్మణ బాబు నిస్వార్ధ ప్రజా సేవకుడు అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ఇటీవల మృతి చెందిన లక్ష్మణ బాబు సంస్మరణ సభ ఆదివారం కప్పలదొడ్డిలో జరిగింది. ఈ సందర్భంగా వేదవ్యాస్ మాట్లాడుతూ లక్ష్మణ బాబు లాంటి నాయకుడు రాజకీయాల్లో అరుదుగా ఉంటారని అన్నారు. పనిచేసిన సమయంలో స్థానిక సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించే వారని అన్నారు. చేనేత సంఘాల సమస్యలను పరిష్కరించే విషయంలో రాజీ లేకుండా వ్యవహరించారని, అలాగే ఇళ్ల పట్టాలు ఇప్పించడం ఇల్లు కట్టించడం రోడ్లు వేయించడం లాంటి విషయాల్లో కూడా తనతో ఎప్పుడూ ఘర్షణ వైఖరితో ఉండేవాడని చెప్పారు. స్వతహాగా మదు స్వభావి అయిన లక్ష్మణ బాబు సమస్యలు పరిష్కారం విషయంలో కఠినంగా వ్యవహరించేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకాలా మాదవి, ఎంపీటీసీ పెరిశెట్టి తేజవతి ,పేరిశెట్టి మధుసూదన్ రావు, మాజీ గ్రామ సర్పంచ్ కట్ట మునీశ్వరరావు ,నారాయణరావు పాల్గొన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న రమేష్‌బాబు

గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి- కోడూరు : మండల పరిధిలోని మందపాకల గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 2 (టెన్నిస్ బాల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్) ను అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులల్లో ప్రతిభ వెలికి తీయడానికి చేసే ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న వారందరూ తమ ప్రతిభను కనబరిచిన బహుమతులు గెలుపొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం సచివాలయాల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు గ్రామ పెద్దలు భారీగా యువత పాల్గొన్నారు.

ప్రతి గింజకు నగదు చెల్లిస్తాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆఫ్లైన్లో కొన్న ధాన్యానికి రైతులకు సొమ్ము అందేలా చేయడం తన బాధ్యతేనని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పై పిఎసిఎస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్లో వరి కోతలు మొదలయ్యే సమయానికి మండుస్ తుఫాన్ అకాల వర్షాలతో రైతులు ఆందోళనకు గురై వరి కోత యంత్రాలతో హడావుడిగా కోతలు కోయడం వల్ల పచ్చిధాన్యం అప్పటికప్పుడు మిల్లులకు చేరేలా ఆఫ్ లైన్లో చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఆఫ్లైన్లో ధాన్యం మిల్లులకు చేర్చిన రైతులు తమ జిరాక్సులు తనకు అందజేయాలని సూచించారు. అదేవిధంగా మొక్కజొన్న పంట కోసం కుప్పలు నూర్చకుండా రైతులు కాలయాపన చేస్తున్నందున అది కూడా ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నారని అందువల్ల రైతులు త్వరితగతిన కుప్పలు నూర్చి ఆఫ్లైన్లో ధాన్యాన్ని విక్రయించుకుంటే తక్షణమే ఆన్లైన్ చేసి అమ్మిన ప్రతి ధాన్యం బస్తా సొమ్ము రైతులకు వచ్చేలా చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటకు మూడు దఫాలుగా వర్షాలు రావడం వల్ల ధాన్యం కొనుగోలు ఇబ్బందులు తలెత్తేయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల వ్యవసాయ విభాగం సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు పరిచే మాధవరావు, పెదకళ్ళేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు అర్జా లక్ష్మీ తులసి, పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2010ు 2013 విద్యా సంవత్సరాలలో డిగ్రీ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మన టీవీ భవన్లో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కామర్స అధ్యాపకులు కే శేఖర్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బంటుమల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జగన్‌మోహన్ రావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న టువంటి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఐఎఎస్ ఐపీఎస్ లు అయిన వారు కూడా ఉన్నారని తాను కూడా ఇదే కళాశాలలో చదువుకొని లెక్చరర్ గా 20 ఏళ్ల పాటు పనిచేశానని ఇప్పుడు బంటుమల్లి కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కే రవితేజ, అర్థశాస్త్ర అధ్యాపకులు ఏ వీరకుమారి, కామర్స్ అధ్యాపకులు కే శేషగిరిరావు లతోపాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు

అరెస్టుకు ఖండన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : బడుగు బలహీన వర్గాల నేత బీసీల అభ్యున్నత కోసం అనేక పోరాటాలు చేసిన ఆదిరెడ్డి అప్పారావు అరెస్టును, ఆదిరెడ్డి వాసుపై అక్రమ కేసును ముక్తకంఠంతో ఖండిస్తున్నామని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. ఇది ముమ్మాటికి బీసీలపై కక్ష సాధింపే అన్నారు. తక్షణమే భేషరతుగా క్షమాపణ చెప్పి ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసుని విడుదల చేయకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

ప్రత్యేక పూజలు




ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 108 కలశాలతో పంచామత అభిషేకము, లక్ష మల్లెల పూజ, కుంకుమ అర్చన నిర్వహించారు. మహిళలచే వాసవి అమ్మవారి జీవిత చరిత్ర పారాయణం అనంతరం తీర్థ ప్రసాద పంపిణి చేశారు. అనంతరం అమ్మవారి గ్రామోత్సవం పురవీధుల్లో రంగ రంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంతేటి సుబ్బారావు, సంఘ సభ్యులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన మహోత్సవ వేడుకలో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రతేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాసవీ మాత ప్రజలందరని సుఖశాంతులతో వర్ధిల్లాలలే చూడలన్నారు. అనంతరం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రాన్ని అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, అర్యవైశ్యా నాయకలు జవ్వాజి గంగరాజు, బొగ్గారపు తిరపతయ్య, హరికుమార్, మణిదీప్, కొల్లిపర పవన్. తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్లకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు పమిడిమర్రి రాజా (శివ) 2 వ వర్ధంతి ని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు సహకారం, వాసవి యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన శిబిరంలో ఆదివారం 200 లీటర్లు మజ్జిగ పంపిణీ చేశారు. పామిడిమర్రి రాజు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి యువసేన అద్యక్షుడు జూలూరు విశ్వనాథ్, నాయకులు పమిడిమర్రి పవన్, చందలూరి శ్రీకాంత్, సంతూర్ పవన్, పెరుమాళ్ళ యశ్వంత్, చవట తేజ, ఊటుకూరు కుమార్, జల్లా హనుమంతు, వేములపల్లి ఈశ్వర్, వంకా కిరణ్ పాల్గొన్నారు.



తిరుపతమ్మ ఆలయ ఈవోగా రమేష్ బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ నూతన కార్యనిర్వహణాధికారి గా (డిప్యూటీ కలెక్టర్) కె. రమేష్ నాయుడు ఆదివారం బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో పని చేసిన కార్యనిర్వహణాధికారి లీలా కుమార్ మచిలీపట్నం కు బదిలీ అయ్యారు. విశాఖ పట్టణం లోని శ్రీ కనక మహాలక్ష్మి ఆలయ కార్యనిర్వహణాధికారి గా (డిప్యూటీ కలెక్టర్) పని చేస్తున్న రమేష్ నాయుడు బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఆయనకు ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు ధర్మకర్తలు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయం నందు ప్రత్యేక పూజలు ఆయన నిర్వహించిన తదుపరి గతానికి భిన్నంగా అమ్మవారి సన్నిధిలో సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతన కార్యనిర్వహణాధికారిను పాలక మండలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు, పురోహితులు, వేదపండితులు, కేశఖండన శాల నాయి బ్రాహ్మణులు, పలువురు కలిసి సత్కరించి అభినందించారు. తరువాత ఆయన కార్యాలయానికి చేరుకుని పలు పైల్స్ పరిశీలించారు.

అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రవీంద్ర బాబు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు ధర్మకర్తలు సిబ్బంది ఆయన్ను సత్కరించారు. అలాగే అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ కు చెందిన కనుబోదు. శివ నాగి రెడ్డి, తిరుపతమ్మ దంపతులు 15,000లు, అంకమ్మ అమ్మవారి ఆలయ వెండి తాపడం నిర్మాణానికి 20,116 రూపాయలు విరాళాన్ని అలయ చైర్మన్ చెన్న కేశవ రావు కు అందించారు. అనంతరం దాతలకు అమ్మ వారి స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు. అలాగే తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధి కారిగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ నాయుడు రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయ భానును ఆదివారం రాత్రి వారి స్వగహంలో మర్యాద పూర్వకంగా కలిసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు.

కార్మికలోకం ఒక్కటై పోరాడాలి

- మేడే సాంస్కృతిక ఉత్సవాల్లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తోన్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకమంతా ఒక్కటై పోరాడాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ ఆడిటోరియంలో సాంస్కృతిక ఉత్సవాలు ఆదివారం జరిగాయి. వివిధ రంగాలకు చెందిన కార్మికులు ప్రదర్శించిన నృత్యాలు, డ్యాన్స్‌లు, లఘునాటికలు, ఏకపాత్రలు ఆకట్టుకున్నాయి. మేడే పాటకు అంగన్‌వాడీ కార్మికులు ప్రదర్శించిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. తెలుగు పలుకులు కులికే అనే పాటకు అనూషా నాయుడు బృందం శాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శించింది. ఎల్ఐసి ఎంప్లాయిస్ మహిళాదళం కోలాటం ప్రదర్శించింది. రాణిగారితోట కార్మికులు ప్రదర్శించిన మద్యంపై యుద్ధం అనే నాటిక ఆలోచింపజేసింది. ఆటోకార్మికుల పిల్లలు మా తెలుగు తల్లికి మల్లెపూదండ, ఎక్కడమ్మా నువ్వు లేనిది అనే పాటలకు వేసిన నృత్యాలు రంజింపచేశాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో లక్ష్మణరావు మాట్లా డుతూ కార్మికులు పోరాడి సాధించు కున్న హక్కులను నేటి ప్రభుత్వాలు కాలరాస్తు న్నాయన్నారు. తిరిగి ఆ హక్కులను సాధించుకునేందుకు మరో మేడే ఉద్యమం అవసరమన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని పోరాడి సాధించుకుంటే నేడు కార్పొరేట్లు తిరిగి 12 గంటల పని విధానం తేవడానికి ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం ఒక్కటై పోరాడాలని పిలుపునిచ్చారు. జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు, బాధ్యులు స్వరూపరాణి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. సమన్విత బాధ్యులు డాక్టర్ డి.శమంతకమణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించగా జాషువా సాంస్కృతిక వేదిక బాధ్యులు డి.వి.రాజు, ఐజాక్ న్యూటన్, నరేన్ పాల్గొన్నారు.



జనసేనతోనే రాష్ట్రం అభివృద్ధి

- జనసేన పార్టీ నాయకులు సూరా సత్యనారాయణ



ప్రజాశక్తి- నందిగామ : జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జనసేన పార్టీ నందిగామ నియోజకవర్గ నాయకులు సూరా సత్యనారాయణ పేర్కొన్నారు. మే డే సందర్భంగా ఆదివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ జనసేన పార్టీ ద్వారా కార్మిక, కర్షక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతత్వంలో రాష్ట్రంలో జనసేన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జనసేన పార్టీ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేసిన ఘనత ఒక జనసేన పార్టీకి దక్కుతుందన్నారు. జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం కల్పిస్తున్నామని ప్రతి ఒక్క పార్టీ సభ్యుడికి ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయలు జనసేన పార్టీ ఇస్తుందన్నారు. ఇటీవల కాలంలో చనిపోయిన జనసైనికుల కుటుంబాలకు జనసేన పార్టీ 5లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీని ఆదరిస్తున్న వారి సభ్యుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని , పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు.

ఇంటర్ ఫలితాల్లో గురుకుల కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థులు 81శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తబిత తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో బండారు వెంకటరమణ 408 మార్కులు, ఎంపిసి విభాగంలో మిరియాల సుస్మిత 448 మార్కులు సాధించారనీ, ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో పడిశాల ప్రవళిక 959 మార్కులు, యంపిసి విభాగంలో పడిశాల సతి 921 మార్కులు సాధించారని ఆమె తెలిపారు.

కెజిబివిలో పెరిగిన ఉత్తీర్ణత : రెడ్డిగూడెం మండలం, రంగాపురం కస్తూరిబా గాంధీ విద్యాలయంలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో 73 శాతం, ద్వితీయ సంవత్సరం 79 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ యం శ్యామల తెలిపారు.

పరామర్శ

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని కంభంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఉయ్యూరి అప్పారావు చిన్న కుమారుడు అనారోగ్యం కారణంగా బాధపడుతున్న సంగతి తెలుసుకొని జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆదివారం వారి స్వగహానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లముడి రాంబాబు , గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని 1వ వార్డు కాకాని నగర్ కు చెందిన గూటి శ్రీనివాసరావు అధికార వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కంబాల ఫణి, సైదా, జానకిరామ్, యర్రబర్ల విజయ్, చిలుకూరి కార్తీక్, నున్న సాయి తదితరులు పాల్గొన్నారు. అలాగే చిల్లకల్లు ఎస్ సి కాలనీకి చెందిన రోల్లకంటి యోహన్ (పండు), గొర్రెపాటి రాముడు, గొర్రెపాటి జోజి బాబు అధికార వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి శ్రీరామ్ రాజగోపాల్ సోదరుడు శ్రీరాం చిన్నబాబు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రోళ్ళకంటి వరబాబు, కారుపటి వినోద్ (పండు) పాము మహేష్, కారుపాటి డేవిడ్, తాళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు విడుదల చేయాలి

- షేక్ పిథాన్ మేస్త్రి, యూనియన్ గౌరవ అధ్యక్షులు
- తురక రామస్వామి, యూనియన్ అధ్యక్షులు



ప్రజాశక్తి -నందిగామ : రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల కార్మికుల పెండింగ్ క్లైములు తక్షణమే విడుదల చేయాలని నందిగామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తురక రామస్వామి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు షేక్ పితాన్ మేస్త్రి, యూనియన్ లీగల్ అడ్వయిజర్ లాయర్ షేక్ కరీముల్లా, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా నందిగామలోని భవన నిర్మాణ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. చికాగో నగరంలో 8 గంటల పని విధానాన్ని అమలు పరచాలని ఆనాడు చేసిన కార్మికుల పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా మేడే కార్యక్రమం కార్మికులు జరుపుకుంటు న్నారని, 8 గంటలకు పని విధానాన్ని ఇప్పుడు ప్రభుత్వాలు కాలా రాస్తున్నాయని చెప్పారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చటం దుర్మార్గమన్నారు. తక్షణమే కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు అనేకమంది ప్రమాదాలకు గురై చనిపోతున్న ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు పది లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని గాయపడ్డ కార్మికులకు కనీసం ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .కార్మికుల సంక్షేమ బోర్డు లో ఉన్న 1500 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని కోరారు . నందిగామలో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇవ్వాలని, ఆర్థిక వెనుకబడిన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం తక్షణమే 10,000 ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. అదేవిధంగా భవన్ నిర్మాణ కార్మికులకు నివాస ఉండటానికి రెండు సెంట్లు స్థలం, పక్కా గహం కట్టించాలని, భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

2051 నాటి లక్ష్యాల సాధనకే మాస్టర్‌ప్లాన్

ముడా ప్లానింగ్ అధికారి రాయపాటి సుజన





ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

రాబోయే మరో మూడు దశాబ్ధాలకాలానికి అనుగుణంగా మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (ముడా) పరిధిలో అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలతో మాస్టర్ ప్లాన్ 2051 రూపొందించామని ముడా ప్లానింగ్ అధికారి రాయపాటి సుజన కుమారి చెప్పారు. ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మచిలీపట్నం నగరం, పరిసర ప్రాంతాల్లో రాబోయేకాలంలో అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వివరాలు ఆమె మాటల్లోనే...

ప్రశ్న : ముడా మాస్టర్ ప్లాన్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి?

జవాబు : మచిలీపట్టణం నగరంలో పునారాభివృద్ధి పనులు, కొత్త అభివృద్ధి ప్రతిపాదనలు మాస్టర్ ప్లాన్ 2051 పరిధిలోకి వస్తాయి. మాస్టర్ ప్లాన్ 2051 ప్రకారం నగరంలో ఇప్పటివరకు జరిగిన చట్టపరమైన అభివృద్ధికి ఎలాంటి అభ్యంతరాలు ఉండబోవు.

ప్ర : మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ ఎలా చేస్తారు?

జ : జనరల్ టౌన్ ప్లానింగ్ స్కీమ్‌ను దృష్టిలో ఉంచుకుని రోడ్ నెట్‌వర్క్‌ను తయారు చేశాం. నగరంలోని తక్కువ సోపానక్రమం ఉన్న పలు రోడ్లను తగ్గిస్తూ, సాధ్యంకాని కొన్ని రోడ్డులను తొలగిస్తూ ప్లాను సిద్ధం చేయటం జరిగింది. అభివృద్ధి తీవ్రతను దృష్టిలో ఉంచుకునే రోడ్డు నెట్వర్క్ ప్రతిపాదనలు చేశాం.

ప్ర : ఇండస్ట్రియల్, రెసిడెన్షియల్ కోసం ఎంత విస్తీర్ణం కేటాయించారు?

జ : ఇండస్ట్రియల్ కోసం 4098 హెక్టార్లు, 8759 హెక్టార్లు రెసిడెన్షియల్, 570 హెక్టార్లు కమర్షియల్, 9098 హెక్టార్లు అగ్రికల్చర్-ఆక్వా, 2500 హెక్టార్లు రవాణా, 670 హెక్టార్లు పార్కింగ్, 590 హెక్టార్లు పబ్లిక్, సెమీ పబ్లిక్, 8900 హెక్టార్లు సిఆర్ జెడ్ కోసం నిర్ణయిస్తూ రోడ్ల కోసం 650 కిలో మీటర్లు విస్తీర్ణం ప్రతిపాదన చేశాం.

ప్ర : బందరుపోర్టుకు అనుసంధానం ఎలా చేస్తున్నారు?

జ : మాస్టర్ ప్లాన్ ప్రకారం నగరంలోని ముఖ్యమైన మంగినపూడి బీచ్ రోడ్డు విస్తరణలో ఉంది. కొత్తగా కెన్నెడీ రోడ్డుకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు లేవు. పోర్ట్ రోడ్డు కోనేరు సెంటరు నుండి విస్తరణ పెంచకపోగా మరింత తగ్గించాం. పోర్టు కనెక్టివిటీ కోసం ముఖ్యంగా మూడు రోడ్లు మంగినపూడి, కొత్తపూడి, కాకర్లమూడి మీదుగా పెడన రోడ్డును నార్త్ కనెక్టివిటీ, కరగ్రహారం, బందరు కోట రోడ్డు, రుద్రవరం మీదుగా విజయవాడ రోడ్డుకు సౌత్ కనెక్టివిటీ, పోతేపల్లి, ఎస్ వి హెచ్ ఇంజనీరింగ్ కాలేజీ మీదుగా పెడన రోడ్డులోని హర్ష కాలేజీ వద్దకు సెంట్రల్ కనెక్టివిటీ ప్రతిపాదించాం.

ప్ర : పారిశ్రామికరంగం అభివృద్ధికి ఏయే చర్యలు తీసుకుంటారు?

జ : రేపల్లె రైల్ మార్గం కోసం చిన్నాపురంలో రైల్వే స్టేషను, రైల్వేపార్కింగ్ మాస్టర్ ప్లానులో పొందుపర్చాం. ఇండస్ట్రియల్ ఏరియా కోసం రుద్రవరం, పల్లేతుమ్మల పాలెం, కోన, చిన్నాపురం గ్రామాల్లో కొంత భాగం, పొలాటితిప్పలోని భారత్ సాల్ట్ ఆధీనంలో ఉన్న భూమి, ఇండస్ట్రియల్ ఏరియాను కలుపుతూ రోడ్డు కనెక్టివిటీ భోగిరెడ్డిపల్లి వద్ద చేరుతుంది. సుల్తాన్ నగరంలో స్టేడియం, బస్టాండ్ ప్లాన్లో ఉంది.

పసుపు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి : హరిబాబు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

రాష్ట్రప్రభుత్వం పసుపు, మొక్కజొన్న పంటల కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్‌చేశారు. తోట్లవల్లూరు మండలంలో అకాల వర్షానికి తడిసి ముద్దయిన పసుపు, మొక్కజొన్న జొన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. భద్రిరాజుపాలెం, దేవరపల్లి, తోట్లవల్లూరు, చాగంటిపాడు, వల్లూరుపాలెం లంక గ్రామాల్లో పర్యటించి వర్షానికి తడిసిన పసుపు, మొక్కజొన్న రాశులను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో హరిబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం పసుపుకి రూ.6800 మద్దతు ధరగా ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారీలు రూ.4,500 మాత్రమే కొంటున్నారన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పసుపు సాగుకు రూ.1.60 లక్షలు ఖర్చు అవుతోందన్నారు. మద్దతు ధరకు కొనక పోవడంతో రైతులకు, కౌలు రైతులకు రూ.60 వేల వరకు ఎకరా పంట సాగులో నష్టం వాటిల్లుతోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకే పసుపును కొని రైతులను ఆదుకోవాలని కోరారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం దిగుబడి తక్కువ అవడంతో, దీనికితోడు అకాల వర్షం వచ్చి కల్లాలలోని పసుపు, మొక్కజొన్న తడిసిపోవడంతో దళారీ వ్యవస్థ బాగుపడి రైతు వ్యవస్థ తీవ్రంగా నష్టపోతోందన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీసం రూ.6,500కు పసుపును కొంటే రైతులను కొంతవరకు ఆదుకున్నట్లు అవుతుందని ఆయన సూచించారు. పసుపు రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో మే 3వ తేదీన దుగ్గిరాల లో పసుపు రైతుల కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి అనేకమంది నిపుణులు వస్తున్నారని, రైతులు, కౌలు రైతులు విరివిగా ఈ సదస్సులో పాల్గొని తమ సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఆయన కోరారు. తోట్ల వల్లూరు మండలంలో పసుపు,మొక్కజొన్న వందల ఎకరాల్లో అకాల వర్షానికి తడిసి ముద్దయిందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కేటాయించాలని కోరారు. భద్రిరాజుపాలెం గ్రామంలో రైతు చాగంటి పేరురెడ్డి పొలంలో తడిసిన పసుపు, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా అధ్యక్షులు కోసూరు శివ నాగేంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, మండల కౌలు రైతు సంఘం అధ్యక్షులు చాగంటిపాటి సుబ్బారావు, మైలు రామ్మోహన్, మండలంలోని రైతులు కౌలు రైతులు హరిబాబు వెంట పసుపు, మొక్కజొన్న కళ్లాలను పరిశీలించిన వారిలో ఉన్నారు.


పసుపు పంటను పరిశీలిస్తున్న హరిబాబు

ఈశ్రమ్‌కార్డులతో ఎంతోమేలు

గుడివాడ సహాయ కార్మిక అధికారి బిందు



ప్రజాశక్తి - గుడివాడ

ప్రతి కార్మికుడు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని గుడివాడ సహాయ కార్మిక అధికారి విఎన్ బిందు కోరారు. మేడే సందర్భంగా ప్రతి కార్మిక సోదర సోదరీమణులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మేడే దినోత్సవం సందర్భంగా ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. దుకాణాలు, సంస్థల్లో పనిచేసే కార్మికులు, భవన నిర్మాణ, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. కార్మికుల అర్హత గుర్తింపు కార్డులు పొందటానికి 'ఈశ్రమ్' ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్ ధాన్ యోజన (పిఎంఎస్‌వై) పథకాలను కేంద్రం ప్రవేశపెట్టిందన్నారు. కార్మికులు ఈ గుర్తింపు కార్డు పొందటానికి 18 నుండి 59 సంవత్సరాల వరకు ఉన్న కార్మికులు మీ సేవ లేదా సిఎస్‌సి సెంటర్ ద్వారా గుర్తింపు కార్డు పొందొచ్చనని చెప్పారు. దుకాణం, సంస్థలు, నివాస గృహాలు, పరిశ్రమల్లో బాల కార్మికులను నియమించరాదన్నారు. అలా ఎవరైనా నియమిస్తే కార్మిక సంక్షేమ చట్టం ప్రకారం చర్య తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దుకాణాలు, సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు నియామక పత్రాలు జారీ చేయాల్సివుందన్నారు. స్త్రీ పురుషులకు సమాన వేతనం అమలుచేయాల్సివుందన్నారు. కార్మిక చట్టంపై ఏమైనా సందేహాలుగానీ, సలహాలు గానీ ఉంటే గుడివాడలోని కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించాలని బిందు కోరారు.

6 నుండి ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు

విజయవాడ: మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 6వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 8 నుండి 9 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఎంబివికె కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ యువి రామరాజు తెలిపారు. నెల రోజుల పాటు జరిగే ఈ తరగతుల్లో స్పోకెన్ ఇంగ్లీషు బోధనలో 20 సంవత్సరాల అనుభవంతో పాటు అనేక కార్పొరేట్ కంపెనీల్లో సెమినార్‌లు నిర్వహించిన అనుభవం కలిగిన పాగోలు రాజు క్లాసులు బోధిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 5వ తేదీలోగా ఎంబివికె కార్యాలయంలోగానీ, 0866 2578044, 6305954249 నెంబర్లనుగానీ సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

నున్న కార్యదర్శికి షోకాజ్ నోటీసు

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి జిటివి రమణకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.డిల్లీరావు షోకాజ్ నోటీసు జారీ చేశారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా కారులో నున్నను సందర్శించారు. అందులో భాగంగా నున్నలోని పలు కూడళ్లలో పారిశుధ్యం అధ్వానంగా ఉండటాన్ని ఆయన గమనించారు. వెంటనే ఫోన్‌లోనే కార్యదర్శితో మాట్లాడిన ఆయన షోకాజ్ నోటీసును జారీ చేశారు. గ్రామాలలో విష జ్వరాలు ఉన్న నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేకంగా దష్టి సారించాలని ఆదేశించారు.

లీడ్స్ కనెక్ట్ కార్యక్రమాల నిర్వహణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో లీడ్స్ కనెక్ట్ సర్వీస్ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు లీడ్స్ సర్వీస్ చైర్మన్ నవనీత్ రవికర్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెటింగ్ ఉత్పత్తులపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో అగ్రిబిజినెస్ అండ్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫారమ్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు ఉత్పత్తి సంస్థలకు మార్కెటింగ్ వ్యూహాలపై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

మద్యపాన నిషేధం కోరుతూ రిలే దీక్ష

ప్రజాశక్తి-భవానీపురం: స్త్రీకి రక్షణ కవచం మద్యపాన నిషేదమేనని, స్త్రీలు బానిసత్వం నుంచి బయటకు రావాలంటే మద్యపాన నిషేధమే మార్గమని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్ ఆకాంక్షించారు. ఆదివారం గాంధీనగర్‌లోని ధర్నాచౌక్‌లో గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్ కళ్లకు గంతలు కట్టుకొని సంపూర్ణ మద్యపాన నిషేదం కోసం రిలే నిరాహార దీక్ష చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఎన్.శివరంజని, బాపతి భారతి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

భారీ వర్షం... రైతులకు అపార నష్టం

చేయగా, ఆ బస్తాలు కూడా తడిసి ముద్దయ్యాయి. జొన్న, మొక్కజొన్న రాశులు పూర్తిగా తడిసిపోయాయి. పంట పొలాల్లో ఆరబెట్టిన రాశులపై పట్టాలు కప్పినా ఫలితం లేకుండా పోయింది. తడిసిన ధాన్యం, జొన్న, మొక్కజొన్నను రైతులు ఆదివారం ఆరబెడుతున్న తరుణంలో హఠాత్తుగా రెండోసారి భారీ వర్షం కురవడంతో, పంట ఉత్పత్తులన్నీ వర్షపు నీటిలో కొట్టుకుపోయాయి. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఇంకా ఎగుమతి చేయకపోవడంతో, ఆ నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుందా?లేదా అనే ఆందోళనను రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుండగా, రెండు రోజుల్లో పంట ఉత్పత్తులు తడిసిపోవడంతో, కొనుగోలు చేయడం కష్టమేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలుచేసి మద్దతు ధర చెల్లించాలని రైతులు కోరుతున్నారు. వరుసగా రెండుసార్లు తడిసిన ధాన్యంపై ప్రభుత్వం తక్షణమే ఎన్యుమరేషన్ చేపట్టాలని కోరుతున్నారు. భారీ వర్షానికి మామిడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. ఈదురుగాలులతో కోతకొచ్చిన కాయలన్నీ నేలరాలాయి. తడిసిన ధాన్యం రాశులు, జొన్న, మొక్కజొన్న రాశులను తెలుగు యువత విజయవాడ రూరల్ మండల అధ్యక్షుడు, నున్న పంచాయతీ సభ్యుడు గంపా శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండు చేశారు. పంట ఉత్పత్తులను కొనుగోలు చేయకపోతే రైతులకు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితిలేదన్నారు.

ఉత్సాహంగా సీనియర్ ఓపెన్ చెస్ టోర్నీ



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కృష్ణాజిల్లా సీనియర్ ఓపెన్ చెస్ పోటీలు పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి. ఈపోటీల్ల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఎంపికైన మొదటి నలుగురు క్రీడాకారులు మే నెల 26 నుండి 29వ తేదీ వరకు తిరుపతిలో జరుగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.ఎన్. ఫణికుమార్ తెలిపారు. పొట్లూరి సుప్రీత, యం.యన్.వి.వి.జగదీష్, త్రివేద్ రెడ్డి, సాయిభాను ప్రకాష్‌లు ఎంపికయ్యారని తెలియచేశారు. సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో హర్ష సాయి హాస్పటల్ డైరెక్టర్ నవీన్, గొట్టిపాటి డెంటల్ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రభు శేఖర్, ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ అకాడమి డైరెక్టర్ పి.రేణుక పలువురు క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అలరించిన ఫ్యాషన్ షో

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలో నిర్వహించిన ఫ్యాషన్ షో ఆహుతులను కనువిందు చేసింది. వెస్ట్రన్ దుస్తులు ధరించి మోడల్స్ ర్యాంపు పై హొయలొలికించారు.. ఫ్యాషన్ షో ఆద్యంతం సందర్శకులను అబ్బురపరిచింది. నగరంలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో జెడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం యాన్యువల్ డిజైన్ అవార్డ్స్ 2023 కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఫ్యాషన్ టెక్నాలజీ చదువుతున్న ఆఖరి సంవత్సరం విద్యార్థులు వారు తయారుచేసిన వివిధ రకాల ఫ్యాషన్ దుస్తులు, ఇంటీరియర్ డిజైన్స్ నమూనాలను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు తయారుచేసిన ఫ్యాషన్ దుస్తులను ధరించి ర్యాంపు పై వయ్యారలను ఒలకబోస్తూ విద్యార్థులను కనువిందు చేశారు.ఈ సందర్భంగా జెడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ నీలేష్ దలాల్ మాట్లాడుతూ ఫ్యాషన్ టెక్నాలజీలో విద్యను అభ్యసించిన



విద్యార్థులకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక చక్కటి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. మున్ముందు రోజుల్లో ఫ్యాషన్ టెక్నాలజీ రంగానికి అంతర్జాతీయ స్థాయిలో చక్కటి గుర్తింపు లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడి ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ విజయవాడ సెంటర్ డైరెక్టర్ లు గంగిశెట్టి గిరి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంకు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు యాక్సిస్ బ్యాంకు ఇన్‌ఛార్జి కౌశిక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాలను విజయవాడతో పాటు, రాజమండ్రి, ప్రాంతాలలో ఎంపికచేసిన యాక్సిస్ బ్యాంకు కేంద్రాల వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. అపోలో హాస్పటల్స్, కేర్ హాస్పటల్‌సస, యాక్సివిజన్ హాస్పటల్, శంకర నేత్రాలయ వంటి వాటితో భాగస్వామ్యం చేసుకుని వివిధ ప్రాంతాలలో అన్ని రకాలైన వైద్య సేవలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు చేయడంతో పాటు డాక్టర్ కన్సల్టేషన్ కూడా ఉచితంగా అందిస్తామన్నార. కంటి పరీక్షలు, బీపీ, ఆర్‌బీఎస్, ఈసీజీ వంటి సేవలను అందించనున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-విజయవాడ: నియోజకవర్గంలోని ప్రజలందరూ బాగుండాలని పలు సహాయ కార్యక్రమాలను చేయడంతో పాటుగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న శాసన సభ్యులు గద్దె రామమోహన్ ప్రజానీకానికి శ్రీరామ



రక్షగా నిలిచారని శాసన మండలి సభ్యులు పంచుమర్తి అనురాధ అన్నారు. ఆదివారం ఉదయం 6వ డివిజన్‌లోని చైతన్య కళాశాల ఆవరణలో ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈవైద్య శిబిరాన్ని శాసన మండలి సభ్యురాలు పంచుమర్తి అనూరాధ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలోని ప్రజలకు అవసరమైన సహాయ కార్యక్రమాలతో పటుగా నియోజకవర్గంలోని ప్రజల కోసం లక్షల రూపాయల సొంత నిధులను ఖర్చుచేసి మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఉచిత నేత్ర వైద్య శిబిరాలతో పాటు ఉచితంగా మందులు, కళ్లజోళ్లుకూడా ఉచితగా అందిస్తున్నారని అంతకంటే ముఖ్యంగా శుక్లాల ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో శాసన సభ్యులు గద్దె రామమోహన్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆటోమోటివ్ వాహనాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరంలోని ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరర్స్ ప్రయివేట్ లిమిటెడ్ నందు సరుకు రవాణాకు ఉపయోగపడే పికప్



వాహనాల విభాగంలో రెండు కొత్త మోడల్స్‌ను ఆదివారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ ఎం.పురేంద్ర ఆవిష్కరించారు. ఎప్పటికపుడు నూతన మోడల్స్‌ను మార్కెట్లోకి తీసుకురావడంలో మహీంధ్ర సంస్థ ముందుంటుందని తెలిపారు. ఆటోమోటివ్ సివోవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రెండు టన్నులలోపు సామర్థ్యం గల బోలోరో మ్యాక్స్ పికప్ వాహనాల ధర రూ.10.33 లక్షల వరకు ఉంటుందన్నారు. ఈవాహనాల బుకింగ్స్ ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో హెచ్‌డి సిరీస్ 1.3 టన్నుల నుండి 2 టన్నుల వరకు పేలోడ్ సామర్థ్సయంతో ఈకొత్త శ్రేణి వాహనాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాధాకృష్ణ, కంపెనీ ప్రతినిధి బాలచంద్రన్ పలువరు సిబ్బంది పాల్గొన్నారు.

మహీంద్రా బొలెరా ఎంఎఎక్స్‌ఎక్స్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మహీంద్రా, అండ్ మహీంధ్ర సరికొత్త బొలెరో ఎం.ఎ.ఎక్స్ఎక్స్ శ్రేణిని విడుదల చేసినట్లు సంస్థ ఇన్‌ఛార్జి రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈకారు ఎక్స్‌షోరూమ్ ధర రు. 7.85 లక్షలుఆ నిర్ణయించినట్లు తెలిపారు. శక్తివంతమైన ఫీచర్లతో పాటు చక్కటి పనితీరుతో పనిచేస్తుందన్నారను. పేలోడ్ సామర్థ్యం, ఇంధన సామర్థ్యం, భద్రత మొత్తం డ్రైవింగ్ సమర్థవంతంగా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీతో రూపొందించారని తెలిపారు. స్మార్ట్ ఇంజనీరింగ్ సహయంతో రూపొందించారని ప్రతి ఒక్కరికీ నచ్చే విధంగా రూపొందించినట్లు పేర్కొన్నారు.

టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ సంపూర్ణ రక్ష సుప్రీం, పథకాన్ని ఆవిష్కరించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం వినియోగదారులకు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడంలో సహాయపుతుందని పేర్కొన్నారు. టాటా వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లో నమోదు చేసుకున్నప్పుడు వినియోగదారులు తమ ప్రీమియంపై ఐదు శాతం వరకు ముందస్తు తగ్గింపును పొందవచ్చని తెలిపారు. అలాగే తదుపరి సంవత్సరాల్లో ప్రీమియం తగ్గింపు వారి ఆరోగ్య స్థితి ఆరోగ్య అంచనాలను పూర్తి చేసే విధంగా రూపొందించినట్లు తెలిపారు.

ప్రజలపై బిజెపి మోయలేని భారాలు : సిపిఎం, సిపిఐ

కంకిపాడు : కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలపై మోయలేని భారాలను మోపుతున్నారని సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, సిపిఐ జిల్లా నాయకులు వెలగపూడి ఆజాద్ విమర్శించారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార బేరిలో భాగంగా కంకిపాడు బస్టాండ్ సెంటర్, సినిమా హాల్ సెంటర్లలో జరిగిన సభల్లో వారు



కంకిపాడులో

మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి నరేష్, నాయకులు వి శివశంకర్, పి దుర్గాప్రసాద్, జె రవి, వి జాన్ మోజెస్,సి హెచ్ శ్రీహరి, జి కుమారి, టి దివ్య, వి వెంకటేశ్వరరావు, పీతా నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు పోతురాజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** మండల కేంద్రమైన బంటుమిల్లిలో న్యూ దళితవాడలో సిపిఎం బంటుమిల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రచార భేరీ సభ జరిగింది. సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ మాట్లాడారు. లంకదాసుల అజయ్‌ఘోష్, సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాగరాజు, బొర్రా రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

342 మందికి ఉచిత వైద్యపరీక్షలు

ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రా, ప్రశాంత్ హాస్పటల్, శంకర నేత్ర చికిత్సాలయ, విష్ణు డెంటల్ కాలేజ్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్. వెంకయ్య నాయుడు ప్రారంభించారు. ప్రముఖ యురాలజిస్ట్ ప్రశాంత్ కుమార్ , ఉదరకోశ నిపుణులు డా. సి వి రావు, పెడియాట్రిషియన్ డా. పి వి రామా రావు, కంటి వైద్యనిపుణులు డా. స్వాతి తో పాటు గుండె, ఊపిరితిత్తులు, షుగర్, ఎముకలు, సాధారణ వ్యాధులు, ఉదరకోశ సమస్యలు, యురాలజీ, గైనకాలజీ, కంటి మరియు దంత వైద్య నిపుణులు హాజరు అయ్యారు. సుమారుగా 342 మందికి పరీక్షలు నిర్వహించి, సూచనలతో పాటుగా, ఉచిత మందులు కూడా పంపిణీ చేశారు. ఈ క్యాంప్‌నకు వచ్చిన వారికి భోజన సదుపాయం ఏర్పాటుచేశారు.

చదువు జీవితాన్ని నిలబెడుతుంది

గన్నవరం : గన్నవరం మండలం చిన ఆవుటపల్లి గ్రామానికి చెందిన ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కే. రెహాన్ 976 మార్కులు, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో అబ్బూరి పిల్లరీ 970 మార్కులు,ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో చల్లా జయశ్రీ 918 మార్కులు, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో కే రాహుల్ 902 మార్కులు సాధించారు. వీరికి సర్పంచ్ గోగులమూడి విజయలక్ష్మి దుర్గారావు అధ్యక్షతన ఆదివారం పంచాయతీ కార్యాలయంలో పుష్ప గుచ్చాలు ఇచ్చి దుశ్శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిహద్దు ప్రభాకరరావు, వార్డు మెంబర్లు పరిమి కోటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ సరిహద్దు ఆంథోని, గ్రామ పెద్దలు సరిహద్దు వెంకయ్య మావులూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ చల్లా జాన్సన్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి కందిపప్పు పంపిణీ

కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలోని సుమారు 5.26 లక్షల మంది రైస్ కార్డుదారులకు, జిల్లాలోని 336 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల ద్వారా, రైస్ కార్డుదారుని నిత్యావసర వస్తువులైన బియ్యం, కందిపప్పు, పంచదారను సోమవారం నుంచి పంపిణీచేస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్డులోని ప్రతి వ్యక్తికి 5 కిలోలు చొప్పున బియ్యం ఉచితంగానూ, కార్డుదారుడికి కిలో కందిపప్పును రూ.67, అర కిలో పంచదారను రూ.17కు పంపిణీచేస్తారని వివరించారు.



మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

సమాజంలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ వ్యాధులపై ప్రభుత్వం, డాక్టర్లు అవగాహన కల్పించాలని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కోరారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో ఆదివారం ఉదయం స్వర్ణ భారతి ట్రస్ట్, ఆంధ్ర హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గుండె, ఎముకలు, కీళ్లు, ఊపిరితిత్తులు, సాధారణ జబ్బులు, మూత్రాశయ, ఉదరకోశ సమస్యలు, నేత్ర పరీక్షలు, దంత వైద్యం తదితర వైద్య సేవలు లభించే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న వైద్య బృందానికి ఆయన పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ జ్ఞాపకం చేసుకోవాలన్నారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు సామాన్య ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధాసక్తులు కనబర్చాలన్నారు. ఉచిత వైద్యం,ఉచిత విద్యకు ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అందుకోసం అత్యధిక నిధులను కేటాయించాలన్నారు. దేశంలో ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు ఎంతో మెరుగుపడాల్సి ఉందన్నారు. ఆస్పత్రుల అభివృద్ధికి ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. దేశంలో వైద్య విధానాన్ని కింది నుంచి పైస్థాయి వరకూ సమూలంగా మార్చాల్సి ఉందన్నారు. దేశంలో వైద్యుల కొరతను తీర్చేందుకు వైద్య కళాశాలల ఏర్పాటు నిబంధనలను సడలించాలన్నారు. చేపను పట్టే గాలాన్ని ప్రభుత్వం ఇవ్వాలి గాని, ఉచితంగా చేపను ప్రజలకు ఇస్తే, వారు స్వయంగా కష్టపడి ఆర్జించే శక్తిని కోల్పోతారన్నారు. దేశ జనాభా 140 కోట్లకు పైగా చేరుకుందని, ఈ పరిణామం సంతోషపడాలో, సంతాపపడాలో తనకు తెలియడం లేదన్నారు. 20 శాతం మంది ప్రజలు పేదరికంలో ఉన్నారని అలాగే 18 శాతం ప్రజలు ఇప్పటికీ నిరక్షరాస్యులుగా ఉన్నారన్నారు. పాశ్చాత్య ఆహారపు అలవాట్లను వీడి భారతీయ సంప్రదాయ వంటకాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ ఉచిత శిబిరానికి పలు ప్రాంతాల నుంచి వందలాది మంది రోజులకు వైద్య సేవలు అందించడంతోపాటు భోజన వసతిని స్వర్ణ భారతి ట్రస్ట్ నిర్వాహకులు కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, డాక్టర్ సి వి రావు, ఆంధ్రా హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ జె.శ్రీమన్నారాయణ (కార్డియాలజిస్ట్), డాక్టర్ ప్రశాంత్(న్యూరాలజిస్ట్), డాక్టర్ పూజిత, డాక్టర్ ఎం.రవీంద్రనాథ్, డాక్టర్ నవ కిరణ్, విజయవాడ శంకర్ నేత్రాలయ తరపున ఆప్తమాలజీ నిపుణులు డాక్టర్ స్వాతి, డాక్టర్ సునీల్, డాక్టర్ మస్తాన్ వలి (డెంటిస్ట్), ట్రస్ట్ తరపున విశ్వనాథ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలివ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుడివాడ

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కార్మికులు, ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి డిమాండ్‌చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1886లో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని నేటి పాలకులు 12 గంటల పని దినంగా మార్పు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే విధానాలను రూపొందిస్తున్నారన్నారు. ఈ విధానాలకు నిరసనగా కార్మిక హక్కులను కాపాడుకోవడానికి దీక్ష దినంలో ఉద్యోగులు కార్మికులు పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు అవసరాల కోసమే ప్రణాళికలు

ముడా ఛైర్మన్ బొర్రా దుర్గా భవాని

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

రాబోయే 30 ఏళ్ళు భవిష్యత్తు అవసరాల దృష్టిలో ఉంచుకునే మాస్టర్ ప్లాన్ 2051 ప్రతిపాదించామని ముడా ఛైర్మన్ బొర్రా నాగ



పరిశీలిస్తున్న బొర్రా దుర్గాభవానీ

వెంకట దుర్గా భవాని అన్నారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) రూపొందించిన మాస్టర్ ప్లాను 2051 పై ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఆదివారం స్థానిక ముడ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనరల్ టౌన్ ప్లానింగ్ స్కీమ్‌ను దృష్టిలో ఉంచుకుని రోడ్ నెట్వర్క్ తయారు చేశామన్నారు. కరగ్రహారం, గిలకలదిండి, పోలాటితిప్ప కనెక్టివిటీ, గిలకలదిండి, గూలదిబ్బ, పల్లెతుమ్మలపాలెం కనెక్టివిటీ, కరగ్రహారం, బందర్ రూరల్, రుద్రవరం మీదుగా బైపాస్ కనెక్టివిటీ, తాళ్ళపాలెం, కానూరు, పెద్దపట్నం కనెక్టివిటీ రోడ్డులు మాస్టర్ ప్లాన్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా ప్లానింగ్ అధికారి రాయపాటి సుజన కుమారి, అధికారులు, బొర్రా విఠల్, ముడా సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గన్నవరం

విజయవాడ ప్రయివేట్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగ్ నగర్ డివిజన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌లో జరిగింది. అధ్యక్షురాలిగా షేక్ జకీర సుల్తానా (నవభారత్ హైస్కూల్



సన్మానం చేస్తున్న ప్రతినిధులు

ముస్తాబాద, కార్యదర్శిగా అవుతు అనురాధ (రేడియంట్ హైస్కూల్ నున్న), కోశాధికారిగా నీలపు మాధవి (సాధన యూపీ స్కూల్ పాయకాపురం)లతో గవర్నింగ్ బాడీ కన్వీనర్ గోన సాంబశివరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా పనిచేసిన శారా కుమారి, లక్ష్మీ శ్రీనివాస్, కుసుమలకు వారు చేసిన సేవలకు గుర్తింపుగా వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన షేక్ జాకీర సుల్తానా మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి సి ఎస్ అండ్ టి ఏ కార్యదర్శి అనుమాటి చెన్నయ్య గవర్నింగ్ బాడీ సభ్యులు ఆరుమళ్ళ మోహన్‌రెడ్డి, తాళ్లూరి శ్రీనివాసరావు, షేక్ ఇమామ్, కోశాధికారి జి.స్లీవా, ఎక్స్ అఫీషియో సభ్యులు వాస ఆదినారాయణ, శ్రీహరి, డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారని పేర్కొన్నారు. యాత్రికులకు విధమైన అ సౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ శేషం గోపి, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మజ్జిగ పంపిణీ అభినందనీయం

ప్రజాశక్తి-మోపిదేవి

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని యాత్రికుల దాహార్తిని తీర్చే మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమని మోపిదేవి ఎస్సై సిహెచ్ పద్మ అన్నారు. మోపిదేవి ప్రధాన సెంటర్లో శ్రీ మత్తి హరిశంకర్ ఫౌండేషన్ నిర్వాహకులు, జనసేన పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఎస్సై ప్రారంభించారు. శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్తి రాజీవ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కామిశెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోసూరు రామాంజనేయులు, భోగిరెడ్డి సాంబశివరావు, భవిరి వెంకటరమణ, ఆకుల నాగ ప్రతాప్, దూళ్ళ అజయ్, కోసూరు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

బీచ్ వద్ద సందడి

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల శివారు హంసలదీవి బీచ్ వద్దకు ఆదివారం గుంటూరు, ప్రకాశం, ఎన్టీఆర్ జిల్లా నుంచి సందర్శకులు వివిధ వాహనాలతో రావడంతో సందడి వాతావరణం నెలకొంది. సందర్శకుల పరిరక్షణ కోసం మెరైన్ ఎస్సై జిలాని, కోడూరు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, ఆదేశాల మేరకు ,మెరైన్ సిబ్బంది, కోడూరు పోలీస్ సిబ్బంది బీచ్ వద్ద గస్తీ నిర్వహించారు. సందర్శకులు స్నానాలు ఆచరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నిత్య జీవితంలో యోగాసనాలకు ఉన్న ప్రాధాన్యత తెలుసుకోవడం, యోగాసనాలు వేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా ప్రతిఒక్కరూ దఢంగా తయారవుతారని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేసవి ఉచిత యోగ శిక్షణా శిబిరాన్ని ఆదివారం ఐజిఎంసి స్టేడియంలోని యోగా హాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగాసనాలు వేయడం వల్ల శరీరంలోని అష్టాంగాలు చైతన్యవంతంగా తయారవుతాయని తెలిపారు. ప్రధానంగా ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో మానసిక ఒత్తిడి అనివార్యంగా మారిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వ్యాధులు కూడా చాలా తేలికగా శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. కానీ శరీరంలోని ఒత్తిడిని అధిగమించేందుకు పురాతన కాలంలోనే మన పూర్వీకులు యోగా అభ్యసన చేయడం ద్వారా ఎటువంటి వ్యాధులు లేకుండా సంపూర్ణ ఆయుష్ తో జీవించారని గుర్తు చేశారు. ముఖ్యంగా యోగాసనాల ద్వారా జీవితంలో క్రమశిక్షణ, సమయపాలన, మానసిక స్థితప్రజ్ఞత వంటి లక్షణాలు చాలా సులువుగా మనసును స్థిరమైన ఆలోచన వైపుగా నడిపిస్తాయన్నారు. జిల్లాలోని 257 ఆరోగ్య కేంద్రాల్లో కూడా వివిధ రకాల వైద్య విధానాలతో పాటు యోగాసనాలు కూడా ఒక అంశంగా చేర్చామని పేర్కొన్నారు. ప్రపంచంలోని పాశ్చాత్య దేశాలలో సైతం యోగాసనాలను సర్వరోగ నివారిణిగా భావిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, విశ్రాంత పోలీసు ఉన్నతాధికారి డి.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తాము పరిమిత స్థాయిలో శిక్షణా శిబిరాలు నిర్వహించామని చెప్పారు. పారిశ్రామికవేత్త చుక్కపల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేడు ఉన్నత స్థానంలో ఉన్న ఎంతోమంది అధికారులు, పారిశ్రామికవేత్తలు యోగాసనాలు అభ్యసిస్తున్నారని వివరించారు. ఈ శిబిరంలో పూర్తి గా హాజరై యోగా లో నైపుణ్యం సాధించిన వారికి తమ సంస్థ తరపున ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రకటించారు.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా లీగ్ చీఫ్ కోఆర్డినేటర్ జి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యోగాసనాలకు ఉన్న ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తించడం భారతదేశానికి గర్వకారణమన్నారు. ఇటువంటి ఉచిత శిక్షణా శిబిరాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నిర్వహించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను అసోసియేషన్ నిర్వాహకులు పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ యోగా కోచ్ ఆంకాల సత్యనారాయణ, సభ్యులు ఎల్లారావు, సిరాజ్, ప్రశాంత్ పాల్గొన్నారు.